# ఇశ్రాయేలీయులు మెస్సీయను చంపుట

**పాఠ్యోద్దేశం :** యేసుక్రీస్తును సిలువ వేయునట్లు అన్యజనులను ఒత్తిడి చేయుటవలన దేవుని జనాంగముగా తమ చివరిపాత్రను ఇశ్రాయేలీయులు ప్రవచింప బడిన రీతిగానే క్రీస్తు సహకారముతో ఎట్లు నెరవేర్చిరో చూపుట.

## ఉపోద్ఘాతము

"ఇది యొక మూలను జరిగిన కార్యము కాద"ని నజరేయుడైన యేసు యొక్క మరణ పునరుత్థానములను గూర్చి అపొస్తలుడైన పౌలు **రాజైన అగ్రిప్పతో చెప్పెను. (అపొ. కార్య. 26:26). యెరూషలేము వార్తాపత్రికలలో ఒకనాడు ముద్రింపబడిన ప్రముఖ శీర్షిక** (headline) **కంటే** తన **కుమారుని యొక్క మరణము అధికమైన** గమనింపు **పొందునట్లు** పరలోకమందున్న మన ఘన దేవుడు నిశ్చయము గావించెనని మనము నిశ్చయముగా తెలిసికొనగలము.

## పాఠము

దేవుడు పరలోకమునుండి నేరుగా జరిగించిన సంగతులు నిశ్చయముగా ఆనాడుండిన వారి జీవిత కాలమంతటిలోను చెరగని ముద్ర వేసెను. ప్రకృతి నియమములయందు దేవుడు చేసుకొనిన జోక్యమును బట్టి రోమా సైనికులే మిక్కిలి భయపడిరి. ఏలయనగా, "నిజముగా ఈయన దేవుని కుమారుడు" అని వారిలో ఒకడు చెప్పియుండెను (మత్తయి 27:54). సైనికులు తిరిగి రోమా వెళ్ళినప్పుడు సిలువను గూర్చిన తమ కథనమును వారు తమతోపాటు తీసుకొని పోయిరని మనము నమ్మగలము. పస్కాపండగను ఆచరించుటకై అనేక దేశములనుండి వచ్చిన వేలాది మంది యూదులు యెరూషలేములో నుండిరి. అద్భుతకరమైన సంగతులను వారు తమతో పాటు తమ తమ దేశములకు తీసికొనిపోయి యుందురు. మిట్ట మధ్యాహ్నము మొదలు కొని సాయంకాలము మూడుగంటల వరకు వారినావరించిన చీకటిని గూర్చియు, దేవాలయపు తెర పైనుండి క్రిందికి రెండుగా చినిగి అతిపరిశుద్ధ స్థలములోనికి మార్గమును తెరచిన సంగతియు, వారు తమ వారికి చెప్పియుందురు (మత్తయి 27:45, 51). ఆనాడు సంభవించిన భూకంపము మరియు బండలు బ్రద్దలు కావడం ఏ ఒక్కడును గమనింపక మానడు. యేసు పునరుత్థానము తర్వాత వారికి కనుపించిన పరిశుద్ధులు ఎట్లు మృతులలోనుండి లేచిరో అదియును కూడ కొందరు యితరులకు చెప్పియుండవచ్చును (మత్తయి 27:45-52).

నిశ్చయముగా వీరు యేసుక్రీస్తు సిలువ సంఘటన "ఒక మూలను జరిగిన కార్యము" అని భావించియుండరు. రోమా కావలివారు సమాధియొద్ద నుండి నప్పటికిని యేసు మరణించిన మూడు దినముల అనంతరము వారు ఖాళీ సమాధిని కనుగొని యుండిరి (మత్తయి 27:66-28:6). "యెరూషలేములో బసచేయుచుండి ఈ దినములలో అక్కడ జరిగిన సంగతులు నీవొకడవే ఎరుగవా? అని ఎమ్మాయు గ్రామ పరిసరములలో తమకు కనబడిన వానిని క్లెయొప అనువాడును, వాని సహచరుడును అడిగిరి (లూకా 24:18). నిస్సందేహముగా ఆయన జరిగిన దాని నంతటిని బాగుగా ఎరుగును. ఏలయనగా మనమింకను ఎవరినిగూర్చి మాటలాడు చున్నామో ఆయనే ఈయన. ఆయనే నజరేయుడైన యేసు.

2000 సంవత్సరములు గతించిన తర్వాత కూడ ఈ సంఘటనను " మూల నుండి" (out of the corner) తీసి అంతర్జాతీయము (international)గావించుటకు ఇశ్రాయేలు జనాంగము భావోద్రేకమైన అనుభూతుల (very heavy drama)ను దానికి చేర్చియుండిరి. చిట్టచివరి పాపపరిహారార్థబలిగా దేవుడు తన కుమారుని అర్పించుటకైన దేవుని సంకల్పములో ఇశ్రాయేలీయులు తమ పాత్రను నిర్వహించిన సంగతి పరలోకమందలి దేవదూతలకు రహస్యముగా ఉంచబడినది (1 పేతురు 1:10-12) సంభవమునకు పూర్వమే వీటిలో చాలా సంగతులను గూర్చి వారింతకు ముందు ఎరిగియుండుట యూదుల పాత్రకు సంబంధించిన ఆసక్తికరమైన సంగతులలో ఒక సంగతియై యున్నది. నాల్గవపాఠము నుండి ప్రవచనములకు సంబంధించిన మన పరిశీలన పట్టికను జ్ఞాపకము చేసికొందము. తమ గ్రంథములలోనున్న ప్రతి ప్రవచనమును నెరవేర్చుటకు యూదుల అధికారులు మరియు యితరులు కొందరును వారు చేయవలసినదానినే చేయుచుండిరి (right on target) ఇక మనము చేయ వలసిదంతయు మత్తయి, మార్కు, లూకా, మరియు యోహాను సువార్తలలోని చివరి అధ్యాయములను చదివి, యేసు యొక్క మరణ సమాధి, పునరుత్థానములను గూర్చిన పరిశీలన పట్టికలోని ప్రతి ప్రవచనమును క్రమముగా పరిశీలించుటయే. నేటి మన యుగములోని యీ సంఘటన లోకమును దానిని గూర్చి చాలా లోతుగా ఆలోచింప జేసినది. నేడు యెరూషలేములో యీ సంగతి ప్రకటింపబడియుండినను చాలామంది యూదులు యింకను దాని నమ్మలేక యున్నారు.

యేసు యొక్క కథకు ఆసక్తిని కలిగించిన ఇశ్రాయేలీయుల పాత్రకు కొరకే కనిపెట్టుచుండిరి. ఆ సమయములో కొనసాగుచుండిన దానియేలు ప్రవచనములోని నాల్గవ రాజ్యమైన రోమా సామ్రాజ్య కాలములో రావలిసిన దావీదు కుమారుని రాక కొరకు వారు కనిపెట్టుచుండిరి. అయితే, ప్రవచింపబడిన రీతిగానే రాజుగా యెరూషము లోనికి ప్రవేశించినను వారాయనను చంపుటకు కుట్ర పన్నిరి (జెకర్యా 9:9; మత్తయి 21:4,5). "వానిని సిలువవేయుము, సిలువవేయుము" అని విడువక కేకలు వేసిన యీ ప్రజలు మనము కలిగియుండిన పరిశీలన పట్టికనే కలిగియుండిరి. ఏలయనగా మనము దానిని పాతనిబంధన నుండి తయారు చేసుకొంటిమి (లూకా 23:21).

దేవుని కుమారుని మరణమును గూర్చి ముందుగా ప్రకటించుట ద్వారా అప్పటి ప్రధాన యాజకుడు సహా ఒక ప్రవక్త ఆయెను (యోహను 11:47-51). లాజరును మృతులలో నుండి యేసు లేపిన సంగతిని గూర్చిన చర్చ తర్వాత కయప చెప్పిన సంగతి అదే (యోహను 11:43-48). యేసు అద్భుతములు చేయుచుండెనా లేదా? అనునది వారి ప్రశ్నకాదు. ఆయనను ఆపుటయే వారి ఉద్దేశ్యమై యున్నది. ఈ నాయకులు ఎంత భక్తిపరులనగా- రోమా గవర్నరుగారి నివాసము లోనికి ప్రవేశించి తమ్మును తాము సబ్బాతు దినమున మైలపరచుకొన గొరలేదు. అయినను అదే రోజున దేవుని కుమారును చుంపునట్లు పిలాతును సిద్ధముచేయుట వారి వ్యాపారమై యుండెను (యోహను 18:28). నేటికిని దేవుని ప్రేమించుచున్నామని చెప్పుకొను ఇశ్రాయేలీయులు దేవుని కుమారుని ఎట్లు చంపగలిగియుండిరి? "నన్ను నిర్హేతుకముగా ద్వేషించిరి అని వారి ధర్మశాస్త్రములో వ్రాయబడిన వాక్యము నెరవేరునట్లు యీలాగు జరిగెను" అని చెప్పి యేసు మనకు జవాబు నిచ్చియుండెను (యోహను 15:25).

నిశ్చయముగా యీ కథలో ఏదో లోపముండెనేమో? కానేకాదు. ఇశ్రాయేలీ యులను, అలాగే సమస్త జనాంగములను రక్షించుటకై తన సంకల్పమును చెరవేర్చు కొనుటకు దేవుడు ఇశ్రాయేలీయులను ఒక జాతిగా వినియోగించు కొనుచున్నాడు. నిజమైన ఇశ్రాయేలు కొరకాయన పునాది వేయుండెను. "కరాణాపాత్ర ఘటనములను" దీవించుటకు "ఉగ్రతాపాత్ర ఘటములను" దేవుడు కఠినపరచుట మరియు అంధత్వము కలుగజేయుట, యిదే తొలిసందర్భము కాదు (రోమా 9:17,22,23; 11:7,8). ఈ క్రింది లేఖనమును ఆలోచింపుము.

> *ఆలాగైన ఏమగును? ఇశ్రాయేలు వెదకునది ఏదో అది వారికి దొరలేదు, ఏర్పాటు నొందినవారికి అది దొరికెను తక్కినవారు కఠిన చిత్తులైరి. ఇందువిషయమై నేటివరకు దేవుడు వారికి నిద్రమత్తుగల మనస్సును, చూడలేని కన్నులను, వినలేని చెవులను ఇచ్చియున్నాడని వ్రాయబడియున్నది.*
>
> *రోమా. 11:7,8*

నిద్రమత్తుగల మనస్సు యివ్వబడినవారిలో యూదుల అధికారులును ఉండిరి. అట్లుకాని యెడల మహిమాస్వరూపియైన ప్రభువును వారు సిలువ వేయకయే యుందురు (1 కొరింథీ 2:8). ఫరోవలె వారు కూడ తమ స్వంతనిర్ణయమును బట్టియే పాపులై యుండిరి. కాని దేవుడు తన పనికొరకు వారిని వినియోగించుకొనెను. యూదా యిస్కరియోతు కూడా ఉగ్రతాపాత్ర ఘటముగాను, ప్రవచనమును నెరవేర్చిన వాడు గాను వర్గీకరింపబడగలడు (కీర్తన 41:9; జెకర్యా 11:12,13; మత్తయి 26:24,25). యేసును అప్పగించుటకైన యూదా కుట్ర మరియు దానివలన సొమ్మును గూర్చికూడ యూదాయును చదువుకొనగలుగునట్లు దేవుడు వ్రాయించి ఉంచెను. లోకములో యూదా పేరు సామెతయైనది. విభిన్నమైన యీ సంగతులన్నింటిని ఒకటిగా కలిపిన యెడల, క్రీస్తు మరణ, సమాధి, పునరుత్థానములకలయికకు సంబంధించిన మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క గాథ మరపురానిదగును.

ఘనమైనట్టియు, భక్తితాత్పర్యముతో కూడినట్టిదియునైన దేవుని సమాధాన పరిచర్యలో ఇశ్రాయేలు ఒక జాతిగా తమ యొక్క చివరి నీచమైన పాత్రను నిర్వహించిరి. నిశ్చయముగా వారు గొఱ్ఱెల కాపరిని కొట్టగా గొఱ్ఱెలు చెదరిపోయినవి. కాని యీ కార్యము "ఏదో ఒక మూలను జరిగి యుండనందున" గొఱ్ఱెలు యింకను కాపరి యొద్దకు తిరిగి వచ్చుచున్నవి (జెకర్యా 13:7; మత్తయి 26:31; యోహను 10:16). ఇశ్రాయేలు తమ యొక్క చివరిపాత్రను బాగుగానే నిర్వహించి యుండినప్పటికిని వారు అంతటిని కోల్పోలేదు. ఏలయనగా వారు ఎవరినైతే నిందించిరో, దేని కొరకు ఆయన చనిపోయెనో ఆ రక్షణ సంకల్పములో వారు కూడ చేర్చబడియుండిరి. మిగిలిన భావములన్నింటిని కలిపిన దానికంటే యీ సంఘటన యీ కథలో అత్యంత ఆశక్తిని రాబట్టినదగుచున్నది. అజ్ఞానములోనూ, దుష్టత్వములోనూ వారుండి తమ స్వకీయ పస్కాపశు వునే వారు వధించిరి. కానీ యేసు మరియు అన్యజాతివారు అను యీ యిద్దరి సహకారము లేకుండా దీనిని వారు చేసియుండజాలరు. దేవుడు రాజులను నియమించువాడు (దానియేలు 2:21). ఈ క్రింది లేఖనము నెరవేర్చుటకు దేవుడు ఎందరు రాజులను నియమించియుండెను?

> *అన్యజనులు ఏల అల్లరి రేపుచున్నారు? జనములు ఏల వ్యర్థమైనదానిని తలపించు చున్నవి? మనము వారి కట్లు తెంపుదము రండి వారి పాశములను మన యొద్దనుండి పారవేయుదుము రండి అని చెప్పికొనుచు భూరాజులు యహవాకును ఆయన అభిషి క్తునికిని విరోధముగా ఏలికలు ఏకీభవించి ఆలోచన చేయుచున్నారు.*
>
> *కీర్తనలు 2:1-3*

దేవుడు తన సంకల్పమును నెరవేర్చుటలో యూదులకు తోడ్పడుటకు రోమీ యులను సిద్ధము చేసెనని మనమిదివరకే చూచియుంటిమి. యేసు కూడా తనంతట తానే తన ప్రాణమును పెట్టెను. "ఎవడును నా ప్రాణము తీసికొనడు నా అంతటనేనే దాని పెట్టుచున్నాను." యోహను 10:18 అని యేసు చెప్పిన దానినిబట్టి ఆయన ఎప్పుడు కోరికొనినను అప్పుడు విమోచన పథక మంతటిని ఆపివేయగల సమర్థుడు. యేసు కూడ సహకరించి తనయొక్క పాత్ర సంపూర్ణమగుటకు దానిని ముగించెను. తనను చంపువారి కొరకు కూడ ఆయన మరణించెను. జీవమును కలిగిన వాడు (zoe) ముఖ్యముగా ప్రేమ (agape)ను కలిగియున్నవాడు కావలెనని ఆయన పాత్ర ఆదేశించెను. మనము జీవము గలవారమగునట్లు ఆయన మనకొరకు మరణించెను, అంతేకాదు అలాగే చేయుట వలన జీవనియమము అను గొప్ప నియమమును ఆయన కనుబరచెను. మన పాపములను సిలువలో భరించుట ద్వారా యెషయా 53వ అధ్యాయమును ఆయన నెరవేర్చెను. బాధవలన కాకుండా తండ్రి తన ముఖమును మరుగుపరచుకొనినందున, "ఏలీ, ఏలీ, లామా సబక్తానీ అని బిగ్గరగా కేకవేసెను. ఆ మాటకు నాదేవా, నాదేవా నన్నెందుకు చెయ్యివిడిచితివని అర్థము." (కీర్తనల22:1; మత్తయి 27:46).

పరలోకమునకు యేసు తిరిగివెళ్ళిన కొద్దికాలమునకే యెరూషలేములోని క్రీస్తు సంఘము సంభవించిన దీనినంతటిని ఇశ్రాయేలీయులకు కనుబరచి దేవుని మహిమ పరచెను. (అపొ. కార్య. 4:23-30). కాలము సంపూర్ణమైనది  పిలాతు తగినట్టి అన్య నాయకుడై ఉండెను  కయప తగినట్టి ప్రధాన యాజకుడైయుండెను. యూదా దొంగయైయుండెను. మరియ మరియు ఇతరులనేకులు లోకము ఆశీర్వదింపబడు నట్లు దేవుని కొరకు ఆయత్త పడిరి. ఔను, అన్ని సరియైన స్థానములలో నున్నవి. అడుగో క్రొత్తసమాధిని కలిగియున్న ధనికుడు! అదిగో, ఇరువైపుల క్రీస్తుతో వ్రేలాడు చున్న ఇద్దరు దొంగలు! క్రీస్తు అంగీకొరకు సైనికులు చీట్లు వేసుకొనుచున్నారక్కడే! చేదు చిరకతో నిండిన పాత్ర అక్కడే పెట్టబడియున్నది. ప్రతీ ఒకటి ఒక్కొక్క కథ. కాని దేవుని ప్రేమను బట్టి అసలు కథ జరుగకపోయిన యెడల అవన్నియు చాలా కాలము క్రిందటే మరువబడి యుండెడివి  అసంపూర్ణుల కొరకు సంపూర్ణుడైనట్టి తన అద్వితీయ కుమారుడు బలియౌటకు దేవుడు మానవులందరినీ ప్రేమించెననునది అసలు కథ. నిజముగా యిది యొక మూలను జరిగినది కాదు.

దేవుని కుమారుడైన యేసుక్రీస్తు యీయనేనని మనము నమ్మునట్లు అవి జరిగి యున్న విధముగానే యీ సంగతులన్నియు సంభవమాయెను. యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను (యోహాను 20:31).  సర్వలోకములో అన్ని తరముల వారికి సిలువను గూర్చిన వార్తను ప్రకటించ మని యేసు తన శిష్యుల కాజ్ఞాపించెను. (మత్తయి 28:18-20; 2 తిమోతి 2:2).  పాపక్షమాపణ కొరకు ఇది దేవుని కృప. అయినప్పటికి మనం సిలువను క్రైస్తవ మత గుర్తుగా చేయరాదు. యేసు దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించుట మనం అర్థం చేసుకొననంత వరకు దేవుని కృపకు అర్థమే ఉండదు (లూకా 4:43). రాజ్యములో పాపులు తమ పాత్రను అర్థం చేసుకొని, మార్పు చెందిన వైఖరితో దేవుని నూతన నిబంధనను అంగీకరించవలెను. అపొ. కార్య. 8:12; 20:20-25 చూడు. దేవుని క్రొత్త నిబంధనను అంగీకరించు వారి కొరకే దేవుని కృప ఉంది. ఆయన నిత్య రాజ్యములో మనము దేవుని కుమారులముగా క్రియ జరిగించుటకు, అనుభూతి చెందుటకు కోరుకొనవలెను (ఫిలిప్పీ. 2:15).  కృప మనకు దేవునితో సమాధానము నిస్తుంది, అప్పుడు మనకొరకైన ఆయన ప్రణాళిక ప్రారంభమవుతుంది (రోమా 5:1-5).

## చర్చకోసం ప్రశ్నలు

1. జ్ఞాపకముండిపోవు సంఘటనగా నిలిచిపోవునట్లు యేసు సిలువలో వ్రేలాడినప్పుడు దేవుడేమి చేసెను?
2. యేసు మరణమును గూర్చిన సంగతి యెరూషలేము ప్రాంతములో బాగుగా ప్రసిద్ధమాయెనని మనలను నమ్మించు దానిని క్రీస్తుతో క్లెయొప చెప్పినదేమి?
3. దేవుని జనాంగముగా ఇశ్రాయేలీయులు చివరిపాత్ర ఏది?
4. ఈ పాఠములో మనము చదువుకొన్న సంగతులను బట్టి చింతనాపరుడైన యూదుడు తెలిసి కొనగలిగినదేమి?
5. క్రీస్తు మరణ గాథకు కయప ఎట్లు ఆశక్తిని అధికము గావించెను?
6. మోషే కాలములోని ఫరోతో ఇశ్రాయేలీయుల నాయకులు ఏ విషయములో పోల్చబడిరి?
7. యూదా కథను నాటకీయము గావించినదేది?
8. కీర్తనలు 2:1,3 వాస్తవమగుటకు దేవుడు ఎట్లు పనిచేసి యుండెను?
9. గొఱ్ఱెల కాపరి కొట్టబడుట కాపరికి యెక్కువగా గొఱ్ఱెలు లభించుటకు ఎట్లు దోహదము చేసినది?
10. సిలువ గాథ “మూలను జరిగిన కార్యము”' కాకుండునట్లు అధికముగా తోడ్పడిన ఒక సంగతి ఏది?